# సెంటర్ సెన్సేషన్

## సూపర్

గంటి రమాదేవి

రావ్‌రాజ్‌కు నోట్లో నీళ్ళూరాయి రసగుల్లా... బెంగాలీ రసగుల్లా- మోహిని— మోహిని సన్యాల్‌ను తలచుకోగానే.

పెళ్ళాం నళినీ రావ్‌రాజ్ ఇది పసికట్టునట్టుంది— లేదా అనుమానమేనా!

ఇంట్లోకి చూశాడు రావ్‌రాజ్. నళిని వున్న జాడలేదు. ఎదురింటి డాబామీద మోహిని— నీలం పువ్వుల అమెరికన్ జార్జెట్ చీరలో కట్స్, బెండ్స్, హైట్స్, వేవ్స్ స్పష్టంగా కనిపిస్తున్నాయి.

మోహినీ— మోహినీ— నిన్ను పొందలేని నా బ్రతుకు వృధా. బాగా పండిన పనసపండు తొన రంగులో, పొటకరంచిపోతున్నావే! అనుకున్నాడు రాజ్. నరాలు బిగిసి పోతున్నాయి రావ్‌రాజ్‌కు. చురుక్కున జ్ఞాపకం వచ్చింది— ఆ రోజు— ఆ తర్వాత— ఆ తరువాతి రోజులు.

ఆఫీసుకు వెడుతూ వుంది మోహిని. ఆటో కోసం ఎదురుచూస్తూ— మాటి మాటికీ టైము చూసుకుంటూ వుంది. అప్పుడే ట్రయల్ మొదలు పెట్టాడు. "మాణింగ్ మేమ్! ఐ ఆమ్ యువర్ నైబా! వేరీజ్ గోయింగ్" అన్నాడు అమెరికన్ యాక్సెంట్‌తో-

"యా! ఐ నో— యూ ఆ రాజ్—" కోకిల గొంతుతో అంది మోహిని.

ఆశ్చర్యపోవడం రాజ్ వంతయింది.

మోహిని రాజ్ వెనక స్కూటర్లో ప్రయాణించడానికి సందేహించలేదు.

అప్పుడే కొన్ని వివరాలు తెలిసాయి. మోహిని ఒబెరాయ్ హోటల్‌లో పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్— భర్త సన్యాల్ బెంగాల్‌లో గవర్నమెంటు సీనియర్ ఆఫీసర్— నళిని అదే హోటల్లో బెవ్ కెప్టెన్ కం లాబీ ఇన్‌ఛార్జి.

"ఓకే— రాజ్— అప్పుడే ఎనిమిది అయ్యింది యూ ఆ ఏన్ ఇంట్రెస్టింగ్ పర్సన్— సీ యూ—' ' అంది సంభాషణ కట్ చేస్తూ.

దారి బెడ్ రూములోకి అనుకున్నాడు— అయితే రోడ్డున పడ్డాడు. మోహిని వెర్రిదేం కాదు.

నాలుగు రోజులాగి స్ట్రేటజీ మార్చాడు. సింగపూర్ బజార్‌కు వెళ్లాడు. ఖరీదైన 'చాల్స్ డిగాలీ' ఫ్రెంచ్ పర్‌ఫ్యూమ్ కొన్నాడు. అది ఆకర్షణీయంగా పేక్ చేయించి మోహినికిచ్చాడు.

"ఏ గిఫ్ట్ ఫ్రం ఎ లవర్ టు ఏ జాస్మిన్—" అన్నాడు.

ఎర్రటి పెదవులు విచ్చుకుని మరీ ఎర్రటి నాలుక బయటపెట్టి తెల్లటి దంతాలమీద ఓ తిప్పి తిప్పి "ఓ లవ్ లీ—" అని అందుకుంటూ మోహిని.

బాగా దగ్గరగా వచ్చాడు రాజ్— గరగరమని మోహిని చీర అతని అరచేతికి తగులుతోంది.

ఆ సాయంత్రం అయాచితంగా రావ్‌రాజ్‌కు ఆహ్వానం లభించింది మోహిని ఇంటికి. సాకు— టీ.

రావ్‌రాజ్ వశీకరణంలో మంచి నేర్పరి. అక్కడున్న గంటలో రాస్తా సాఫీ చేసేశాడు.

# పెద్దలకు మాత్రమే

**ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ రెండో పేజీ చదువుతున్నారు.**

"థాంక్స్ రాజ్— సీ యూ ఈ రాత్రికి క్రికెట్ టీం వస్తోంది. కపిల్, మనోజ్, అజార్— వీళ్లంతా నేను రిసీవ్ చేసుకోవాలి— ఎనీవే థాంక్స్ ఫర్ ది గిఫ్ట్—"

రాజ్ చల్లబడ్డాడు. కానీ—

రాజ్ పట్టుదలగల మనిషి...

మరో అవకాశం, మోహిని ఇంట్లో విందు రూపంలో వచ్చింది. క్రికెట్ టీంను బాగా చూసుకున్నందుకు మేనేజ్‌మెంట్ ఇన్సెంటివ్ ఇచ్చింది మోహినికి. నళినికీ తనకీ ఇన్విటేషన్—

భోజనాలయిన తరువాత తాంబూలం ఇస్తున్న మోహినితో అన్నాడు రాజ్—

"అమీ తూమ్‌కో పసందా కరే! (నవ్వుంటే నా కిష్టం).

"వాట్ రాజ్ నీకు బెంగాలీ వచ్చా—" ఆశ్చర్యంగా అంది మోహిని.

"నీ కోసం నేర్చా— జోది తుమీ ఎట నకరో అమార్ కన్నా ఏసెసే బే!" (నువ్వు ఔననక పోతే నాకు బాధేస్తుంది)"

మొహంలో సాధ్యమైనంత విషాదాన్ని, అమాయకత్వాన్ని పులుముతూ చెప్పాడు.

"లుక్ రాజ్— నళినీ నా కన్నా బాగుంటుంది— నా కంటే మంచి ఫిగర్— క్లియర్ కాంప్లెక్షన్— నిజానికి ఆమే కాబోయే పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్—"

"ఓహ్! మోహినీ— నా బాధ నీకర్థం కాదు— నువ్వు కాదంటే నాకు ఆత్మహత్యే శరణ్యం—" అన్నాడు బరువు అరువు తెచ్చుకుని.

"సారీ—"

నళిని చేతులు కడుక్కుని వచ్చింది—

సంభాషణ ఆగిపోయింది.

వద్దన్నకొద్దీ ఆకర్షణ పెరిగిపోతోంది రాజ్‌కి— పిచ్చి పట్టినవాడిలా తయారయ్యాడు—

ఆలోచించి ఓ నిర్ణయానికొచ్చాడు— అదే చెయ్యాలి.

నళిని నైట్ డ్యూటీలో వుంది. మోహిని ఇంట్లో వుంది. రాజ్ గమనించాడు. పిల్లిలా అడుగులేసుకుంటూ మోహిని ఇంటిముందు నిలబడ్డాడు.

నెమ్మదిగా తలుపు కొట్టాడు.

మోహిని తలుపు తీసింది— చీరె మార్చి నైటీలో వుంది.

రాజ్ తలుపు మూసాడు గబుక్కున. వార్నింగ్ లేకుండా పట్టేసి తమకంతో వాటేసుకున్నాడు. అందిన చోటల్లా నలిపేశాడు. ఆవేశంలో కౌగిలించాడు. అది ఒక క్షణమే—

తర్వాత నేలమీదున్నాడు రాజ్ — మోహిని బలంగా విదిలించింది.


బుసకొడ్తున్న తాచుపాములా వుంది.

"రాజ్— యూ బాస్టర్డ్— గెటవుట్—" రాజ్ చెయ్యిపట్టుకుని బయటకు లాగి తలుపు దభాలున వేసేసుకుంది.

అన్ని ప్రయత్నాలు విఫలమయ్యాయి. ఇక వున్న ఆఖరి అస్త్రం, నరాలు మరీ బిర్రబిగుసుకుంటున్నాయి.

ఆఖరి ప్రయత్నం విఫలం అయిన నాలుగోరోజున—

రావ్‌రాజ్ 'మీక్'గా మోహిని తలుపు తట్టాడు. తలుపు తెరుచుకున్న తర్వాత లోపలికి వెళ్లాడు— "వెర్రి పీనుగ" టైపులో నిలుచున్నాడు— తల వంచుకుని.



గబుక్కున మోహిని కాళ్ళ పట్టుకున్నాడు. భోరుమన్నాడు— "మోహినీ నన్ను క్షమించు ఇదే నీ దగ్గరకు నేను ఆఖరిసారి రావడం. మళ్లీ నా మొహం చూపించను— నువ్వు క్షమించానంటే గానీ వదలను" అన్నాడు.

మోహిని మోకాళ్ల మీద కూచుంది— (ఏడుపు పనిచేసినట్టుంది)

మృదువైన చేతులతో రాజ్ బుగ్గలు తుడిచింది. అంని తల తన మెత్తని ఎత్తులపై చేర్చుకుంది.

"పిచ్చి రాజ్! ఇంత మాత్రానకేనా! నిన్నో టెస్ట్ పెట్టాను— అంతే"

రాజ్ మొహంలో మతాబాలు!

"హుర్రే—" అని అరిచాడు.

బెంగాలీ రసగుల్లా ఎర్రగా దొండపండులా అనిపించింది మొదట

**ఇప్పుడు మీరు సెంటర్ సెన్సేషన్ కథ మూడవ పేజీ చదువుతున్నారు.**



అదే తెల్లటి శంఖం రూపం దాల్చింది.

అదే వెన్నముద్దలయింది— ఆ పైన తియ్యటి చెర్రీ పండ్లయింది.

అదే నున్నటి జున్నుముక్కయింది.

అక్కడ ఆగాడు.

"మోహినీ— రసగుల్లా ఘాటైన వెల్లుల్లి వాసన వస్తుందా?" అడిగాడు.

"యూ సిల్లీ ఫెలో— ముందు రుచి చూడు— వాసన వదిలెయ్యి"

"గాంగ్‌హో" అని విజృంభించాడు రాజ్.

కొన్ని నిముషాల తరువాత—

"ముందు బెట్టుచేసి ఎందుకేడ్పించావు నా పనసతొనా! నా రసగుల్లా—"

"ఏం లేదు— సన్యాల్ పర్మిషన్ తీసుకున్నాను— ఆయన వప్పుకున్నాడు— క్రిందటి వారం ఆయన ఇక్కడకు వచ్చారు. అప్పుడు "ఓకె—" అన్నారు అంది మోహిని సన్యాల్.

వెయ్యి వోల్టుల విద్యుత్ షాక్ తగిలిన వాడిలా అదిరిపడ్డాడు.

"ఏంటీ నీ భర్త సన్యాల్ ఓకే అన్నాడా?" ఆశ్చర్యంగా అడిగాడు రాజ్—

"ఎస్ ఎందుకంత ఆశ్చర్యం? — నలినికి కూడా చెప్పాను—" మోహిని అంది యథాలాపంగా.

నెత్తిన పిడుగుపడ్డ వాడిలా బిత్తరపోయాడు రావ్‌రాజ్—

"నలినికి తెలుసా?" గాభరాగా అడిగాడు.

"మై బోయ్ రాజ్— ఎందుకంత ఆశ్చర్యం. నువ్వు మరీ క్రేజ్ పెంచుకున్నావ్ నేనంటే. నూటికి నూరుమంది ఈ అవస్థకి ఎప్పుడో ఒకసారి గురవుతూ వుంటారు. పిచ్చెత్తిపోతారు. ఈ బాధ వర్ణనాతీతం. అందరికీ ఎప్పుడో ఒకప్పుడు ఈ లవ్ బగ్ కుడుతుంది. అందుకే నలినీ, సన్యాల్, నేను ఒక అంగీకారానికి కొచ్చాము—"

"అగ్రిమెంట్ కొచ్చారా?"

"మరీ ఖదైపోకు— నీ లాగే సన్యాల్‌ని లవ్ బగ్ కుట్టింది. అప్పుడే నలినినిఅడిగాను— యూనో నలినికి కూడా సన్యాల్‌ని చూడగానే— క్రిందటి వారం నువ్వు ఆఫీసుకు వెళ్లినప్పుడు నలినీ, సన్యాల్ నిర్వాణ సుఖం పొందారు. ఇప్పుడేమో నువ్వు వై గ్రిడ్జ్‌దెవ్— సారీ నీకు కూడా ముందే చెప్పాల్సింది— టైమ్ లేక చెప్పలేదు—"

రావ్‌రాజ్ పుర్రెలో ఆటంబాంబు పేలింది.

మోహినీ సన్యాల్ ఇంకా ఏదో చెబుతూనే వుంది.

**వచ్చేవారం మరో సెంటర్ సెన్సేషన్** ★